ఉస్మానియా ఆస్పత్రిలో పెయిన్ క్లినిక్ ప్రారంభం



పెయిన్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న డీఎంఈ డాక్టర్ నరేంద్రకుమార్

హైదరాబాద్ సిటీ, మే 17 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో పెయిన్ క్లినిక్‌ను డీఎంఈ డాక్టర్ నరేంద్రకుమార్ శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు నొప్పి నివారణకు అధునాతన, మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తామని తెలిపారు. ప్రవాస భారతీయ వైద్యులు, సహ దాతల సహకారంతో ఈ క్లినిక్‌ను ఏర్పాటుచేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారావు, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాకేష్ సహే తదితరులు పాల్గొన్నారు.



రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ చేసిన పిల్లలతో నిమ్స్ వైద్య బృందం

నిమ్స్‌లో ఇద్దరు బాలురకు అరుదైన చికిత్స

హైదరాబాద్ సిటీ, మే 17 (ఆంధ్రజ్యోతి): గుండె దడతో వచ్చిన ఇద్దరు బాలురకు నిమ్స్ వైద్యులు అరుదైన చికిత్స అందించి ప్రాణాపాయం నుంచి రక్షించారు. ఇద్దరు బాలురకు సుప్రావెంట్రిక్యులర్ అరిథ్మియాలకు సంక్లిష్ట రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ (ఆర్ఎఫ్ఏ) ప్రక్రియను నిర్వహించినట్లు వివరించారు. వివరాలను నిమ్స్ సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ ఓరుగంటి సాయి సతీష్ వివరించారు. ఖమ్మంకు చెందిన 15 ఏళ్ల బాలుడు చిన్నప్పటి నుంచి తరుచూ దడతో ఇబ్బంది పడుతున్నాడు. ఆ బాలుడిని ఇటీవల నిమ్స్‌కు తీసుకొచ్చారు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు అతనికి కుడి వైపు గుండె ఉన్నట్లు, థొరాక్స్ ఉదరంలోని ప్రధాన అవయవాలు వ్యతిరేక దిశలో ఉన్నట్లు గుర్తించారు. వక్రీకరించిన గుండె శరీర నిర్మాణ శాస్త్రం, చిన్న వయసు, కాథెటర్లను ఉంచడంలో ఇబ్బంది, దడకు కారణమయ్యే అసాధారణ బహుళ విద్యుత్ సర్క్యూట్ల వివరణ సవాళ్లను 3డీ ఈ మ్యాపింగ్ సహాయంతో అధిగమించారు. వక్రీభవన దడకు కారణమయ్యే మరొక సర్క్యూట్‌తో పాటు అసాధారణ అదనపు విద్యుత్ మార్గం ఆర్ఎఫ్ శక్తితో విజయవంతంగా తొలగించినట్లు ఆయన వివరించారు.

నాలుగు నెలల్లో 25 సార్లు గుండె దడ

నగరానికి చెందిన మరో 14 ఏళ్ల బాలుడు నాలుగు నెలల్లో 25 సార్లకు పైగా గుండె దడతో అస్వస్థతకు గురయ్యాడు. పలు ఆస్పత్రులను సందర్శించిన తర్వాత అతను ఇటీవల నిమ్స్‌కు వచ్చాడు. ఆ బాలుడిని పరీక్షించిన వైద్యులు మిట్రల్ వాల్వ్ దగ్గర గుండె ఎడమ వైపు అసాధారణమైన అదనపు విద్యుత్ ఉత్పత్తి చేసే సమస్య ఉన్నట్లు గుర్తించారు. దీనిని 3డీ మ్యాపింగ్ సహాయంతో, దృష్టి రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్‌తో తొలగించినట్లు చెప్పారు. ప్రక్రియ తర్వాత ఇద్దరు బాలురు గుండె దడ నుంచి పూర్తిగా విముక్తి పొందారని, ఈ వైద్య ప్రక్రియ ఉచితంగా నిర్వహించామని డాక్టర్ సాయి సతీష్ తెలిపారు. ఈ వైద్య ప్రక్రియలో డాక్టర్ హేమంత్, డాక్టర్ సునీత, డాక్టర్ అజేయ, డాక్టర్ మౌనిక, సీనియర్ రెసిడెంట్ డాక్టర్ అనురాగ్, క్యాత్ ల్యాబ్ టెక్నీషియన్లు ప్రమీల, రామారావు, నర్సింగ్ ఆఫీసర్ ఫ్లోరెన్స్ ఉన్నారు.

కిమ్స్‌లో 35ఏళ్ల మహిళకు..



కోలుకున్న మహిళతో కిమ్స్ ఆస్పత్రి వైద్యులు

రాయదుర్గం, మే 17 (ఆంధ్రజ్యోతి): థైరాయిడ్ వాపు వల్ల గుండె, ఊపిరితిత్తులు, ప్రధాన రక్తనాళాలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్న 35ఏళ్ల మహిళకు కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలో వైద్యులు శస్త్రచికిత్స చేసి ప్రాణాపాయం నుంచి కాపాడారు. కిమ్స్ ఆస్పత్రి థొరాసిక్ సర్జన్ డాక్టర్ సి.రోహన్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. 35ఏళ్ల మహిళ ఊపిరి అందక ఇబ్బంది పడుతుండడంతో కుటుంబసభ్యులు ఇటీవల కొండాపూర్‌లోని కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారని తెలిపారు. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఆమెకు చాలా కాలంగా థైరాయిడ్ వాపు సమస్య ఉందని, అది క్రమంగా మెడ నుంచి కిందకి వెళ్లి ఎద భాగాన్ని ఆక్రమించిందని గుర్తించామని తెలిపారు. కుడివైపు ఊపిరితిత్తులు, గుండె, ప్రధాన రక్తనాళాన్ని ఆక్రమిస్తూ రెట్రోస్టెర్నల్ గాయిటర్‌గా రూపొందిందని గుర్తించామని ఆయన పేర్కొన్నారు. అత్యంత చాకచక్యంగా వ్యవహరించి నైపుణ్యంతో 15సెంటీమీటర్ల పొడవున్న కణితిని తొలగించామని వివరంచారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉన్నారని వారం రోజుల తర్వాత డిచార్జ్ చేసినట్లు ఆయన తెలిపారు.

వైద్య చికిత్సలో అల్ట్రాసౌండ్ కీలకం



వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న వైద్యులు

హైదరాబాద్ సిటీ, మే 17 (ఆంధ్రజ్యోతి): అత్యవసర వైద్య చికిత్సలో అల్ట్రాసౌండ్ పరికరం కీలకంగా మారిందని కేర్ హాస్పిటల్స్ అసోసియేట్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కిరణ్‌కుమార్ వర్మ కె పేర్కొన్నారు. కేర్ ఆస్పత్రి బంజారాహిల్స్ ఆధ్వర్యంలో, సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా (ఎస్ఈఎంఐ) ఆధ్వర్యంలో శనివారం జాతీయ అల్ట్రాసౌండ్ లైఫ్ సపోర్ట్ (ఎన్‌యూఎల్ఎస్) వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్ట్రాసౌండ్ లైఫ్ సపోర్ట్‌పై వైద్యులకు శిక్షణ ఇస్తున్నామని, దీని వల్ల వారిలో నైపుణ్యం పెరుగుతుందని వివరించారు. సెమీ అకడమిక్ చెయిర్ డాక్టర్ శ్రీనత్ కుమార్ టీఎస్ మాట్లాడారు. ట్రామా, కార్డియాక్ అరెస్ట్, షాక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో పేషెంట్లను త్వరగా అంచనా వేసేందుకు అవసరమైన అల్ట్రాసౌండ్ సాంకేతికతలపై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ వర్క్ షాప్‌లో సెమీ బోర్డు అధ్యక్షురాలు డాక్టర్ సౌజన్య పట్టిబండ్ల, దేశవ్యాప్తంగా ఉన్న ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ వార్డులో రోగులకు తిరిగే స్వేచ్ఛ

- జైలు శాఖ నియంత్రణలో ఖైదీ రోగులకు భద్రత
- మానసిక చికిత్సాలయం సూపరింటెండెంట్ డాక్టర్ అనిత

హైదరాబాద్ సిటీ, మే 17(ఆంధ్రజ్యోతి): మానసిక చికిత్సాలయంలో కుటుంబ వార్డులలోని రోగులకు స్వేచ్ఛగా తిరిగే హక్కు ఉంటుందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత రాయిరాల తెలిపారు. కొన్నిసార్లు వారు ఆస్పత్రి ప్రాంగణాన్ని వదిలివెళ్తారని, ఆ సమయంలో రోగులు కుటుంబసభ్యుల కస్టడీ నుంచి తప్పించుకుంటారని పేర్కొన్నారు. 'ఆంధ్రజ్యోతి'లో శనివారం ప్రచురించిన 'మానసిక చికిత్సాలయం నుంచి నిత్యం రోగులు మాయం' కథనానికి ఆమె స్పందించారు. మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం 2017 ప్రకారం, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు కనీస నియంత్రణతో చికిత్స చేయాలని, అందుకే, కుటుంబ వార్డుల వ్యవస్థ ఉందన్నారు. ఇక్కడ కుటుంబసభ్యులు రోగిని జాగ్రత్తగా చూసుకోవడానికి వారితో పాటు ఉండటానికి అనుమతిస్తారని తెలిపారు. జైలు రోగుల కోసం ప్రత్యేకంగా ఒక భవనం ఉందని, వారి పర్యవేక్షణ, భద్రత జైలు శాఖ నియంత్రణలో ఉంటుందని వివరించారు. దూకుడుగా ఉండే రోగులను, న్యాయాధికారులు, పోలీసులు సూచించిన రోగులను మాత్రమే క్లోజ్ వార్డులో ఉంచుతామని ఆమె తెలిపారు.

డాక్టర్ సెలవులో.. సిబ్బంది వ్యాక్సినేషన్‌లో

- హనుమాన్‌నగర్ యూపీహెచ్‌సీలో వైద్యుల కొరత
- మూడు రోజులే వైద్య సేవలు
- ఇబ్బందులు పడుతున్న రోగులు
- వెంకటేశ్వరనగర్ బస్తీదవాఖానా వైద్యునికి అదనపు బాధ్యతలు



హనుమాన్‌నగర్ యూపీహెచ్‌సీలో వైద్యాధికారి గదికి తాళం వేసి ఉన్న దృశ్యం

కూకట్‌పల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్‌పల్లిలోని హనుమాన్‌నగర్ యూపీహెచ్‌సీ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో విఫలమవుతోంది. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ ఉన్నత చదువుల కోసం సెలవు పెట్టారు. దీంతో పక్కనే ఉన్న వెంకటేశ్వరకాలనీ బస్తీ దవాఖాన డాక్టర్‌ను ఈ ఆసుపత్రికి ఇన్‌చార్జిగా నియమించారు. అతను వారంలో మూడు రోజులు ఇక్కడ.. మూడు రోజులు అక్కడ సేవలందిస్తున్నారు. డాక్టర్ అందుబాటులో లేని సమయంలో ఫార్మసిస్ట్ మందులు ఇస్తున్నారు. వైద్యుల కొరత కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. శనివారం ఉదయం 9.30 గంటల సమయంలో ఆసుపత్రికి వెళ్లే సరికి వైద్యాధికారి గదికి తాళం ఉంది. దవాఖాన ఆవరణ మొత్తం చిత్తడిగా ఉంది. డీఎంహెచ్ఓ స్పందించి తక్షణమే ఈ ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్‌ను నియమించి, ఆసుపత్రిలో సౌకర్యాలను మెరుగుపరచాలని కోరుతున్నారు.

పట్టించుకునేవారేరి...

అర్బన్ ప్రాథమిక కేంద్రాలను ఏ అధికారి పట్టించుకోవడం లేదు. ఫలితంగా హనుమాన్‌నగర్ ఆసుపత్రి అధ్వానంగా మారింది. ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ట్యాంకు నుంచి నీరు పారుకుంటూ ప్రధాన గేటు వైపుకు నీరు పారుతూనే ఉంది. శనివారం ఉదయం 9.30గంటలకు ఆసుపత్రికి వెళ్లి చూడగా వైద్యాధికారి గదికి తాళం వేసి ఉంది. అక్కడే ఉన్న ఏఎన్ఎంను వివరణ కోరగా.. డాక్టర్ నేడు(శనివారం) సెలవులో ఉన్నారు. మిగతా సిబ్బంది వ్యాక్సినేషన్‌కు వెళ్లారని సమాధానం చెప్పారు. వైద్యుల కొరత కారణంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదు. అవసరమైన వైద్యులను నియామించాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న డాక్టర్లపై అదనపు భారం పడుతుందని పలువురు వైద్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వైద్య శాఖలో పనిచేస్తున్న ఉన్నతాధికారులు స్పందించి అన్ని ఆసుపత్రుల్లో వైద్యులను నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

బస్తీ దవాఖానా వైద్యుడికే అదనపు బాధ్యతలు

హనుమాన్‌నగర్ యూపీహెచ్‌సీకి వేంకటేశ్వరనగర్ బస్తీ దవాఖానా డాక్టర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించాం. రెండు ఆసుపత్రులను బాధ్యతలు ఉండడంతో వారంలో మూడు రోజులు అక్కడ.. మూడు రోజులు ఇక్కడ సేవలందిస్తున్నారు. శనివారం సిబ్బంది వ్యాక్సినేషన్‌కు వెళ్లడంతో వైద్యాధికారి గది తాళం తీయకుండా వెళ్లిపోయారు. త్వరలోనే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

- ఉమాగౌరి , డీఎంహెచ్‌వో
మేడ్చల్-మల్కాజిగిరి

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, మే 17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 38, బజ్జీమిర్చి 35, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజీ 12, బీన్స్ 85, క్యారెట్ 27, గోబి పువ్వు 23, దొండకాయ 19, చిక్కుడుకాయ 50, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 21, క్యాప్సికం 43, ఆలుగడ్డ 24, కీర 18, దోసకాయ 23, సొరకాయ 12, పొట్లకాయ 18, కంద 95, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 18, మామిడి కాయ 15-20, అరటి కాయ 9-11, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడదుంప 25, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 65, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న రమేశ్

బాలానగర్, మే 17(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రజాపాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ కూకటట్‌ల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. ప్రభుత్వం నుంచి మంజూరైన 8 మందికి రూ. 4.58.500లు విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాలానగర్ పార్టీ కార్యాలయంలో శనివారం అందజేశారు. ఫతేనగర్ డివిజన్‌కు చెందిన మహబూబ్‌భాష, చంద్రశేఖర్, షేక్ సలీం, రాజన్నలకు, బేగంపేట్‌కు చెందిన అజయ్‌కుమార్, అల్లాపూర్ షేక్ దస్తగిరికి, బాలానగర్‌లోని విజయలత, ఓల్డు బోయినపల్లికి చెందిన భారతమ్మకు చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరంగా మారిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, ప్రజా అవసరాలకు అనుగుణంగా సీఎం రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొండకింది పుష్పారెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, ప్రకాష్ ముదిరాజ్, రమేశ్, అయాజ్, అస్లాం, వరాహాల స్వామి, మద్దూరి రాము, బాలనర్సింహ, భరత్, మధు, రాజ్‌పటేల్ పాల్గొన్నారు.



భరత్‌నగర్ మార్కెట్‌లో ఆక్రమణలను తొలగిస్తున్న అధికారులు



హైదర్‌నగర్: ఆక్రమణలను తొలగిస్తున్న సిబ్బంది

ఫుట్‌పాత్‌ల ఆక్రమణ.. తొలగించిన అధికారులు

ఫతేనగర్, మే 17 (ఆంధ్రజ్యోతి): భరత్‌నగర్ కూరగాయల మార్కెట్‌లో రోడ్డుకు ఇరువైపుల ఉన్న తోపుడు బండ్లను, ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను అధికారులు శనివారం తొలగించారు. మేడ్చల్ ట్రాఫిక్ ఇన్‌చార్జి ఏసీపీ వెంకటరెడ్డి, మూసాపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ కరుణాకర్, బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేశ్‌కుమార్ నేతృత్వంలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న అనధికార వ్యాపార సముదాయాలను అధికారులు తొలగించారు. మరోసారి తోపుడు బండ్లు, వ్యాపార సముదాయాలు పెడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందస్తు సమాచారం లేకుండా ఫుట్‌పాత్‌లపై ఉన్న చిన్న వ్యాపారుల దుకాణాలు, తోపుడుబండ్ల తొలగింపుపై స్థానికులు కొందరు నిరసన వ్యక్తం చేశారు. దీంతో అధికారులు తొలగింపులను నిలిపివేశారు. స్థానిక వ్యాపారుల అభ్యర్థన మేరకు తొలగింపులను తాత్కాలికంగా ఆపుతున్నామని, ఈ అంశంపై సంబంధిత అధికారులు, వ్యాపారులతో పునఃసమీక్ష నిర్వహించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

హైదర్‌నగర్‌లో

హైదర్‌నగర్: కూకట్‌పల్లి సర్కిల్ వివేకానందనగర్ కాలనీ ప్రధాన రహదారిలో జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ఆక్రమణలను కూల్చివేశారు. టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రమేష్ సూచనల మేరకు సెక్షన్ అధికారి సోమేష్ తమ సిబ్బందితో తొలగింపులు చేపట్టారు. వివేకానందనగర్ రోడ్డులో ఇటీవల రోడ్డు డివైడర్ ఏర్పాటు చేయడంతో ఆక్రమణలతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కమాన్ నుంచి భాష్యం స్కూల్ రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న టీస్టాల్స్, టిఫిన్ సెంటర్లు, ప్రచార బోర్డులను తొలగించారు. కార్యక్రమంలో సీఐ ముత్తుయాదవ్, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు కూకట్‌పల్లి పోలీసులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

రాయదుర్గం, మే17 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి టీఎన్‌జీఓ కాలనీలోని భూనీళాసమేత వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, టీఎన్‌జీఓ కాలనీ వాసులు సుధాకర్, రవీందర్‌రెడ్డి, విఠల్, కృష్ణరెడ్డి, హన్మనాయక్ కృష్ణమోహన్, సంజీవయ్య, భక్తులు పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్: భూసమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానం భవ్యాస్ తులసీవనంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం రోజున మోహినీ పల్లకి ఉత్సవం, అన్నకూటోత్సవం, తోమాల సేవ, కొలువు, అర్చన, ఉంజల్‌సేవ, శ్రీవారి గరుడవాహనోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను టీటీడీ ఆగమ పండతులచే ఆనంద్ ప్రసాద్, కృష్ణకుమారి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఎట్టకేలకు పై వంతెనకు మోక్షం

- లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనుల్లో కదలిక
- స్థల సేకరణలో నిమగ్నమైన అధికారులు
- రూ.124 కోట్లు నిధుల మంజూరు చేసిన ప్రభుత్వం



లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి పై వంతెన నిర్మాణం జరిగేది ఇక్కడే

చందానగర్, మే17 (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు లింగంపల్లి రైల్వే అండర్‌బ్రిడ్జ్ వద్ద పైవంతెన నిర్మాణ పనులకు కదిలిక వచ్చింది. ఆరు నెలల క్రితం జీహెచ్ఎంసీ పైవంతెన నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఫ్రీ రోడ్లు అనే ఉదేశ్యంతో నగరంలో కొన్ని చోట్ల రోడ్ల విస్తరణ, మరికొన్ని చోట్ల పైవంతెన నిర్మించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద నిర్మించాలని నిర్ధారణకు వచ్చారు. సంబంధిత అధికారులు ప్రణాళికను సిద్ధం చేసి జీహెచ్ఎంసీకి పంపించారు. ప్రభుత్వం రూ.124 కోట్ల నిధులను మంజూరు చేసింది. పైవంతెన నిర్మాణ అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రైల్వేను కోరింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను, ప్రణాళికను సూత్రపాయంగా అంగీకరిస్తూ వంతెనకు అయ్యే నిధులను రైల్వేకు పంపించాలని జీహెచ్ఎంసీకి సూచించినట్లు సమాచారం. నిధులు పంపించే పనుల్లో అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. మరో వైపు బ్రిడ్జి నిర్మాణానికి స్థల సేకరణ చేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయి. అందు కోసం శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల టౌన్‌ప్లానింగ్ అధికారులు స్థలసేకరణ కోసం కసరత్తు మొదలు పెట్టారు. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ నుంచి తారానగర్ పోచమ్మ దేవాలయం వరకు, గుల్‌మోహర్ కూడలి నుంచి లింగంపల్లి అండర్ వరకు నిర్మించనున్నట్లు అధికారులు తెలిపారు.

120 అడుగుల రోడ్డు వెడల్పు

లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద నిర్మించే పైవంతెన చందానగర్, శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోకి వస్తుంది. 120 అడుగుల రోడ్డు నిర్మించాలని ఉన్నతాధికారులు నిర్ణయించడంతో స్థల సేకరణకు జంట సర్కిళ్ల టౌన్‌ప్లానింగ్ అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. కొన్ని భవనాలు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్నాయని, చందానగర్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ నాగిరెడ్డి తెలిపారు.

జూన్ 1న తులసినగర్ సంక్షేమ సంఘానికి ఎన్నికలు

అల్లాపూర్, మే 17 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని తులసి నగర్ కాలనీ సంక్షేమ సంఘానికి వచ్చే నెల 1న ఎన్నికలు జరగనున్నాయని సంఘం తాజా మాజీ అధ్యక్షుడు సామ కొండల్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ, తులసినగర్ సంక్షేమ సంఘంలో సుమారు 450మంది సభ్యులు ఉన్నారని, వారికి పోలింగ్ రోజున గుర్తింపు కార్డులు అందజేస్తామని తెలిపారు.

- తిరంగా ర్యాలీ



ఆపరేషన్ సిందూర్ విజయవంతానికి ప్రతీకగా ట్యాంక్‌బండ్‌పై శనివారం చేపట్టిన తిరంగా ర్యాలీలో ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజశ్వేరరావు, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

బాలానగర్, మే 17 (ఆంధ్రజ్యోతి)



సున్నం చెరువు వద్ద పనులను పరిశీలిస్తున్న అల్లాపూర్ కార్పొరేటర్ సబీహబేగం

పూడికతీత పనుల్లో వేగం పెంచాలి

- అల్లాపూర్ కార్పొరేటర్ సబీహబేగం

అల్లాపూర్, మే 17 (ఆంధ్రజ్యోతి): సున్నం చెరువులోని పూడికతీత పనుల్లో వేగం పెంచాలని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహబేగం అధికారులను ఆదేశించారు. సున్నం చెరువులోని పూడికతీత పనులను శనివారం కార్పొరేటర్ పరిశీలించారు. వానాకాలంలోగా చెరువు పూడికతీత, సుందరీకరణ పనులు పూర్తిచేయాలని సబీహబేగం అధికారులకు సూచించారు. కార్యక్రమంలో గాయత్రినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు, మాజీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సంఘం సభ్యులు జితేంద్ర, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

చైన్ స్నాచర్ అరెస్టు

హైదర్‌నగర్, మే17 (ఆంధ్రజ్యోతి): యువతి మెడలో నుంచి చైన్ లాక్కెళ్లిన వ్యక్తిని శనివారం కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గొట్టిపాటి జగతి అనే యువతి కేపీహెచ్‌బీ కాలనీలో ఓ హాస్టల్‌లో ఉంటూ బంజారాహిల్స్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. సోమవారం రాత్రి ఆఫీస్ విధులు ముగించుకుని తన స్నేహితురాలితో కలిసి వెళుతుండగా.. ఓ యువకుడు జగతి మెడలో నుంచి చైన్ లాక్కుని పరారయ్యాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శనివారం కేపీహెచ్‌బీ జేఎన్‌టీయూ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న శ్రీనివాసులు(32)ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా చేసిన నేరం ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి 16 గ్రాముల బంగారు గొలుసు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపించినట్టు సీఐ తెలిపారు.

వరదనీటి కాలువ నిర్మాణ పనుల పరిశీలన

మియాపూర్, మే17 (ఆంధ్రజ్యోతి): వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ గాయత్రినగర్ ఎన్‌క్లేవ్ నుంచి బొల్లారం ప్రధాన రహదారి వరకు నిర్మించే వరద నీటి కాలువ నిర్మాణం పనులను శనివారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్నేళ్ల నుంచి వరద నీటి కాలువ సమస్యతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నామని, అందుకోసం రూ.1.50 కోట్లు మంజూరు చేశామన్నారు. అయితే నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో నిర్మించి సకాలంలో ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, మే 17 (ఆంధ్రజ్యోతి): సమస్య ఏదైనా సరే మనకు గుర్తుకు వచ్చేది పోలీస్ స్టేషన్. యాక్సిడెంట్ కేసులు, వరకట్న వేధింపులు, దొంగతనాలు, దోపిడీలు, మోసాలు, సైబర్ నేరాలు ఇలా ఏదైనా సరే వెంటనే సంబంధిత పీఎస్‌లో ఫిర్యాదు చేయవచ్చు. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ఐల పేర్లు, ఫోన్ నెంబర్లు మీ కోసం..

పీఎస్ సెక్టార్	ఎస్ఐ పేరు	ఫోన్ నెంబర్
మూసాపేట్‌సెక్టార్	నాగేశ్వరరావు	8712663145
ప్రశాంత్‌నగర్‌సెక్టార్	రామకృష్ణ	8712568115
కూకట్‌పల్లిసెక్టార్	రామకృష్ణ	8712568115
బాలాజీనగర్‌సెక్టార్	శ్రీనివాస్‌బాబు	8712594851
భాగ్యనగర్‌సెక్టార్	నరసింహ	8712568374
పెట్రోలింగ్-1	బీజేపీ కార్యాలయం వైపు	8333993410
పెట్రోలింగ్-2	పోలీస్ స్టేషన్ వైపు	8333993411

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
హరిబాబు : 99854 11086

ఉస్మానియా ఆస్పత్రిలో పెయిన్ క్లినిక్ ప్రారంభం


పెయిన్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న డీఎంఈ డాక్టర్ నరేంద్రకుమార్

హైదరాబాద్ సిటీ, మే 17 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో పెయిన్ క్లినిక్‌ను డీఎంఈ డాక్టర్ నరేంద్రకుమార్ శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు నొప్పి నివారణకు అధునాతన, మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తామని తెలిపారు. ప్రవాస భారతీయ వైద్యులు, సహదాతల సహకారంతో ఈ క్లినిక్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారావు, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాకేష్ సహే తదితరులు పాల్గొన్నారు.


రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ చేసిన పిల్లలతో నిమ్స్ వైద్య బృందం

నిమ్స్‌లో ఇద్దరు బాలురకు అరుదైన చికిత్స

హైదరాబాద్ సిటీ, మే 17 (ఆంధ్రజ్యోతి): గుండె దడతో వచ్చిన ఇద్దరు బాలురకు నిమ్స్ వైద్యులు అరుదైన చికిత్స అందించి ప్రాణాపాయం నుంచి రక్షించారు. ఇద్దరు బాలురకు సుప్రావెంట్రిక్యులర్ అరిథ్మియాలకు సంక్లిష్ట రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ (ఆర్ఎఫ్ఏ) ప్రక్రియను నిర్వహించినట్లు వివరించారు. వివరాలను నిమ్స్ సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ ఓరుగంటి సాయి సతీష్ వివరించారు. ఖమ్మంకు చెందిన 15 ఏళ్ల బాలుడు చిన్నప్పటి నుంచి తరుచూ దడతో ఇబ్బంది పడుతున్నాడు. ఆ బాలుడిని ఇటీవల నిమ్స్‌కు తీసుకొచ్చారు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు అతనికి కుడి వైపు గుండె ఉన్నట్లు, థొరాక్స్ ఉదరంలోని ప్రధాన అవయవాలు వ్యతిరేక దిశలో ఉన్నట్లు గుర్తించారు. వక్రీకరించిన గుండె శరీర నిర్మాణ శాస్త్రం, చిన్న వయసు, కాథెటర్లను ఉంచడంలో ఇబ్బంది, దడకు కారణమయ్యే అసాధారణ బహుళ విద్యుత్ సర్క్యూట్ల వివరణ సవాళ్లను 3డీ ఈ మ్యాపింగ్ సహాయంతో అధిగమించారు. వక్రీభవన దడకు కారణమయ్యే మరొక సర్క్యూట్‌తో పాటు అసాధారణ అదనపు విద్యుత్ మార్గం ఆర్ఎఫ్ శక్తితో విజయవంతంగా తొలగించినట్లు ఆయన వివరించారు.

నాలుగు నెలల్లో 25 సార్లు గుండె దడ

నగరానికి చెందిన మరో 14 ఏళ్ల బాలుడు నాలుగు నెలల్లో 25 సార్లకు పైగా గుండెదడతో అస్వస్థతకు గురయ్యాడు. పలు ఆస్పత్రులను సందర్శించిన తర్వాత అతను ఇటీవల నిమ్స్‌కు వచ్చాడు. ఆ బాలుడిని పరీక్షించిన వైద్యులు మిట్రల్ వాల్వ్ దగ్గర గుండె ఎడమ వైపు అసాధారణమైన అదనపు విద్యుత్ ఉత్పత్తి చేసే సమస్య ఉన్నట్లు గుర్తించారు. దీనిని 3డీ మ్యాపింగ్ సహాయంతో, దృష్టి రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్‌తో తొలగించినట్లు చెప్పారు. ప్రక్రియ తర్వాత ఇద్దరు బాలురు గుండె దడ నుంచి పూర్తిగా విముక్తి పొందారని, ఈ వైద్య ప్రక్రియ ఉచితంగా నిర్వహించామని డాక్టర్ సాయి సతీష్ తెలిపారు. ఈ వైద్య ప్రక్రియలో డాక్టర్ హేమంత్, డాక్టర్ సునీత, డాక్టర్ అజేయ, డాక్టర్ మౌనిక, సీనియర్ రెసిడెంట్ డాక్టర్ అనురాగ్, క్యాత్ ల్యాబ్ టెక్నీషియన్లు ప్రమీల, రామారావు, నర్సింగ్ ఆఫీసర్ ఫ్లోరెన్స్ ఉన్నారు.

కిమ్స్‌లో 35ఏళ్ల మహిళకు..


కోలుకున్న మహిళతో కిమ్స్ ఆస్పత్రి వైద్యులు

రాయదుర్గం, మే 17 (ఆంధ్రజ్యోతి): థైరాయిడ్ వాపు వల్ల గుండె, ఊపిరితిత్తులు, ప్రధాన రక్తనాళాలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్న 35ఏళ్ల మహిళకు కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలో వైద్యులు శస్త్రచికిత్స చేసి ప్రాణాపాయం నుంచి కాపాడారు. కిమ్స్ ఆస్పత్రి థొరాసిక్ సర్జన్ డాక్టర్ సి.రోహన్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. 35ఏళ్ల మహిళ ఊపిరి అందక ఇబ్బంది పడుతుండడంతో కుటుంబసభ్యులు ఇటీవల కొండాపూర్‌లోని కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారని తెలిపారు. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఆమెకు చాలా కాలంగా థైరాయిడ్ వాపు సమస్య ఉందని, అది క్రమంగా మెడ నుంచి కిందకి వెళ్లి ఎద భాగాన్ని ఆక్రమించిందని గుర్తించామని తెలిపారు. కుడివైపు ఊపిరితిత్తులు, గుండె, ప్రధాన రక్తనాళాన్ని ఆక్రమిస్తూ రెట్రోస్టెర్నల్ గాయిటర్‌గా రూపొందిందని గుర్తించామని ఆయన పేర్కొన్నారు. అత్యంత చాకచక్యంగా వ్యవహరించి నైపుణ్యంతో 15సెంటీమీటర్ల పొడవున్న కణితిని తొలగించామని వివరంచారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉన్నారని వారం రోజుల తర్వాత డిశ్చార్జ్ చేసినట్లు ఆయన తెలిపారు.

వైద్య చికిత్సలో అల్ట్రాసౌండ్ కీలకం


వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న వైద్యులు

హైదరాబాద్ సిటీ, మే 17 (ఆంధ్ర జ్యోతి): అత్యవసర వైద్య చికిత్సలో అల్ట్రా సౌండ్ పరికరం కీలకంగా మారిందని కేర్ హాస్పిటల్స్ అసోసియేట్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కిరణ్‌కుమార్ వర్మ కె పేర్కొన్నారు. కేర్ ఆస్పత్రి బంజారాహిల్స్ ఆధ్వర్యంలో, సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా (ఎస్ఈఎంఐ) ఆధ్వర్యంలో శనివారం జాతీయ అల్ట్రాసౌండ్ లైఫ్ సపోర్ట్ (ఎన్‌యూఎల్ఎస్) వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్ట్రాసౌండ్ లైఫ్ సపోర్ట్‌పై వైద్యులకు శిక్షణ ఇస్తున్నామని, దీని వల్ల వారిలో నైపుణ్యం పెరుగుతుందని వివరించారు. సెమీ అకడమిక్ చెయిర్ డాక్టర్ శ్రీనత్ కుమార్ టీఎస్ మాట్లాడారు. ట్రామా, కార్డియాక్ అరెస్ట్, షాక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో పేషెంట్లను త్వరగా అంచనా వేసేందుకు అవసరమైన అల్ట్రాసౌండ్ సాంకేతికతలపై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో సెమీ బోర్డు అధ్యక్షురాలు డాక్టర్ సౌజన్య పట్టిబండ్ల, దేశవ్యాప్తంగా ఉన్న ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ వార్డులో రోగులకు తిరిగే స్వేచ్ఛ

- జైలు శాఖ నియంత్రణలో ఖైదీ రోగులకు భద్రత
- మానసిక చికిత్సాలయం సూపరింటెండెంట్ డాక్టర్ అనిత

హైదరాబాద్ సిటీ, మే 17(ఆంధ్రజ్యోతి): మానసిక చికిత్సాలయంలో కుటుంబ వార్డులలోని రోగులకు స్వేచ్ఛగా తిరిగే హక్కు ఉంటుందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత రాయిరాల తెలిపారు. కొన్నిసార్లు వారు ఆస్పత్రి ప్రాంగణాన్ని వదిలివెళ్తారని, ఆ సమయంలో రోగులు కుటుంబసభ్యుల కస్టడీ నుంచి తప్పించుకుంటారని పేర్కొన్నారు. 'ఆంధ్రజ్యోతి'లో శనివారం ప్రచురించిన 'మానసిక చికిత్సాలయం నుంచి నిత్యం రోగులు మాయం' కథనానికి ఆమె స్పందించారు. మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం 2017 ప్రకారం, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు కనీస నియంత్రణతో చికిత్స చేయాలని, అందుకే, కుటుంబ వార్డుల వ్యవస్థ ఉందన్నారు. ఇక్కడ కుటుంబసభ్యులు రోగిని జాగ్రత్తగా చూసుకోవడానికి వారితో పాటు ఉండటానికి అనుమతిస్తారని తెలిపారు. జైలు రోగుల కోసం ప్రత్యేకంగా ఒక భవనం ఉందని, వారి పర్యవేక్షణ, భద్రత జైలు శాఖ నియంత్రణలో ఉంటుందని వివరించారు. దూకుడుగా ఉండే రోగులను, న్యాయాధికారులు, పోలీసులు సూచించిన రోగులను మాత్రమే క్లోజ్ వార్డులో ఉంచుతామని ఆమె తెలిపారు.

ఎట్టకేలకు పై వంతెనకు మోక్షం

- లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద నిర్మాణ పనుల్లో కదలిక
- స్థల సేకరణలో నిమగ్నమైన అధికారులు
- రూ.124 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం


లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్‌వద్ద పై వంతెన నిర్మాణం జరిగేది ఇక్కడే


స్థల సేకరణ కోసం ఇంటికి ల్యాండ్ మార్క్ వేసిన అధికారులు

చందానగర్, మే17 (ఆంధ్రజ్యోతి): లింగంపల్లి రైల్వే అండర్‌బ్రిడ్జ్ వద్ద పైవంతెన నిర్మాణ పనులకు కదిలిక వచ్చింది. ఆరు నెలల క్రితం జీహెచ్ఎంసీ పైవంతెన నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఫ్రీ రోడ్డు అనే ఉదేశ్యంతో నగరంలో కొన్ని చోట్ల రోడ్ల విస్తరణ, మరికొన్ని చోట్ల పైవంతెన నిర్మించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే నియోజకవర్గం లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద నిర్మించాలని నిర్ధారణకు వచ్చారు. అదే తడవుగా సంబంధిత అధికారులు ప్రణాళికను సిద్ధంచేసి జీహెచ్ఎంసీకి పంపించారు. నిర్మాణానికి అయ్యే బడ్జెట్‌ను సిద్ధం చేశారు. ప్రభుత్వం రూ.124 కోట్ల నిధులను మంజూరు చేసింది. పైవంతెన నిర్మాణ అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రైల్వేను కోరింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనల ను, ప్రణాళికను సూత్రపాయంగా అంగీకరిస్తూ వంతెనకు అయ్యే నిధులను రైల్వేకు పంపించాలని జీహెచ్ఎంసీకి సూచించినట్లు సమాచారం. నిధులు పంపించే పనుల్లో అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేసున్నారు. మరోవైపు బ్రిడ్జ్ నిర్మాణానికి స్థల సేకరణ చేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయి. అందుకోసం శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల టౌన్‌ప్లానింగ్ అధికారులు స్థలసేకరణ కోసం కసరత్తు మొదలు పెట్టారు.

ఎక్కడి నుంచి ఎక్కడి వరకు..

లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ నుంచి తారానగర్ పోచమ్మ దేవాలయం వరకు, గుల్‌మోహర్ కూడలి నుంచి లింగంపల్లి అండర్ బ్రిడ్జ్ వరకు నిర్మించనున్నారు.

120 అడుగుల రోడ్డు వెడల్పు

లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద నిర్మించే పైవంతెన చందానగర్, శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోకి వస్తుంది. 120 అడుగుల రోడ్డు నిర్మించాలని ఉన్నతాధికారులు నిర్ణయించడంతో స్థల సేకరణకు జంట సర్కిళ్ల టౌన్‌ప్లానింగ్ అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. ఇప్పటికే రోడ్డు విస్తరణ ఎంత వరకు చేపడుతారో అక్కడి వరకు ప్రతీ ఇంటికి ల్యాండ్ మార్క్ చేశారు.

నిర్మాణానికి అడ్డంకిగా భవనాలు

లింగంపల్లి అండర్‌బ్రిడ్జ్ నుంచి పోచమ్మ దేవాలయం వరకు, గుల్‌మోహర్‌కాలనీ కూడలి వరకు సుమారు 100 పైనే భవనాలు అడ్డంకిగా ఉన్నాయని అధికారులు చేసిన సర్వేలో వెలడైంది. చందానగర్ సర్కిల్ పరిధిలో సుమారు 76 భవనాల యాజమానుల్లో కొందరికి ఇప్పటికే సమాచారం చేరవేశారు. మరికొంతమందికి చేరవేసే పనిలో ఉన్నామని చందానగర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ నాగిరెడ్డి తెలిపారు.


కాలువ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

వరదనీటి కాలువ నిర్మాణ పనుల పరిశీలన

మియాపూర్, మే17 (ఆంధ్రజ్యోతి): వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ గాయత్రినగర్ ఎన్‌క్లేవ్ నుంచి బొల్లారం ప్రధాన రహదారి వరకు నిర్మించే వరద నీటి కాలువ నిర్మాణం పనులను శనివారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్నేళ్ల నుంచి వరద నీటి కాలువ సమస్యతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నామని, అందు కోసం రూ.1.50 కోట్లు మంజూరు చేశామన్నారు. అయితే నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో నిర్మించి సకాలంలో ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఈ దుర్గ ప్రసాద్, వర్క్స్ ఇన్‌స్పెక్టర్ నవీన్, నాయకులు, కాలనీవాసులు ఉన్నారు.

పలుచోట్ల ఆక్రమణల తొలగింపు


గచ్చిబౌలిలో రోడ్డు ఆక్రమణలను తొలగిస్తున్న అధికారులు


వివేకానందనగర్ కాలనీ ప్రధాన రహదారిలో ఆక్రమణల తొలగింపు

గచ్చిబౌలి, మే 17 (ఆంధ్రజ్యోతి): రోడ్లను ఆక్రమించి నిర్మించుకొని వ్యాపారాలు చేస్తున్న వారిపై జీహెచ్ఎంసీ అధికారులు కొరడా ఝులిపించారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి ప్రాంతాలలో రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వాటిని అధికారులు శనివారం జేసీబీతో తొలగించారు. ప్రజలు ఫిర్యాదు చేయడంతో అధికారులు చర్యలు చేపట్టారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు, ప్రహరీ గోడలు, నిర్మించుకోవడంతో రోడ్డు కుచించుకుపోయి వాహనదారులకు ఇబ్బందులు తలెత్తాయి. దీంతో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఈ చర్యలకు పూనుకున్నారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ ప్రశాంతి మాట్లాడుతూ, రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం పరిపాటిగా మారిందని, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీంతో నిర్దాక్షిణంగా వాటిని తొలగిస్తున్నామని హెచ్చరించారు. చాలా ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేసుకోవడం, కొన్నిప్రాంతాల్లో వారాంతపు సంతలు నిర్వహిస్తున్నార న్నారు. దీంతో ప్రజా రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నందున చర్యలు తీసుకోవలసి వస్తుందని తెలిపారు.

వివేకానందనగర్ కాలనీలో..

హైదర్‌నగర్, మే17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సర్కిల్ వివేకానందనగర్ కాలనీ ప్రధాన రహదారిలో జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ఆక్రమణలను కూల్చివేశారు. టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రమేష్ సూచనల మేరకు సెక్షన్ అధికారి సోమేష్ తమ సిబ్బందితో తొలగింపులు చేపట్టారు. వివేకానందనగర్ రోడ్డులో ఇటీవల రోడ్డు ఆక్రమణలతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కమాన్ నుంచి భాష్యం స్కూల్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న టీస్టాల్స్, టిఫిన్ సెంటర్లు, ప్రచార బోర్డులను తొలగించారు. కార్యక్రమంలో సీఐ ముత్తుయాదవ్, కూకట్‌పల్లి పోలీసులు పాల్గొన్నారు.

అధికారి క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే ప్రజలకు న్యాయం: ఆర్.వి కర్ణన్


ఎస్కిలో ఇంజనీర్లకు శిక్షణ ముగింపు కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్

రాయదుర్గం, మే17 (ఆంధ్రజ్యోతి): ఇంజనీర్ అనే అధికారి క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే ప్రజల సమస్యలకు న్యాయం జరుగుతుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వికర్ణన్ అన్నారు. జీహెచ్ఎంసీలో కొత్తగా నియామకమైన 115మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాలలో నాలుగు విడతల్లో నెలరోజులుగా జరుగుతున్న శిక్షణ శనివారంతో ముగిసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో మూడొంతుల జనాభా కలిగిన జీహెచ్ఎంసీలో ప్రజా సమస్యలు అనేకం ఉంటాయని, ప్రజల అవసరాల్లో భాగమైన తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, హౌసింగ్, ఆరోగ్యం, చెరువులు, రోడ్లు, ఫ్లైఓవర్లు, ట్రాఫిక్, టౌన్‌ప్లానింగ్, భూసేకరణతో పాటు బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ల జారీ కూడా మున్సిపల్ సిబ్బందిపై ఉందన్నారు. కార్యక్రమంలో సెంటర్ ఫర్ క్లైమేట్ చేంజ్ డాక్టర్ చంద్రకళ, ఫ్యాకల్టీ డాక్టర్ నరేష్, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందరికీ అందాలి: చల్లా నర్సింహారెడ్డి


విస్తృత స్థాయి సమావేశంలో కార్పొరేటర్లు తదితరులు

మియాపూర్, మే 17 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతీ కార్యక్రమం, పథకం అందరికీ చేరేలా నాయకులందరూ సైనికులుగా పనిచేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. పార్టీ విస్తృత స్థాయి సమావేశం శేరిలింగంపల్లి పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో మియాపూర్ కిన్నెర గ్రాండ్ హోటల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా చల్లా నర్సింహారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి పాల్గొన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి పార్టీ సమన్వయకర్త మూగల రఘునందన్‌రెడ్డి, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు ఉన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు


ఆలయ వార్షికోత్సవంలో ఆనంద్‌ప్రసాద్, కృష్ణకుమారి దంపతులు, భక్తులు


పుష్పాలంకరణలో దర్శనం ఇచ్చిన వేంకటేశ్వరస్వామి

రాయదుర్గం, మే17 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి టీఎన్‌జీఓ కాలనీలోని భూనీళాస మేత వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, టీఎన్‌జీఓ కాలనీ వాసులు సుధాకర్, రవీందర్ రెడ్డి, విఠల్, కృష్ణరెడ్డి, హన్మనాయక్ కృష్ణమోహన్, సంజీవయ్య, భక్తులు పాల్గొన్నారు.

తులసీవనంలో..

హైదర్‌నగర్, మే17 (ఆంధ్రజ్యోతి): భూసమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానం భవ్యాస్ తులసీవనంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నాలుగవ రోజు మోహినీ పల్లకి ఉత్సవం, అన్నకూటోత్సవం, తోమాల సేవ, కొలువు, అర్చన, ఉంజల్‌సేవ, శ్రీవారి గరుడవాహనోత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు టీటీడీ ఆగమ పండితులచే ఆనంద్‌ప్రసాద్, కృష్ణకుమారి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు.


అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు

చందానగర్ ఆలయంలో..

చందానగర్, మే17 (ఆంధ్రజ్యోతి): చందానగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు విశేష పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకాలు, అర్చనలు, పుష్పాలంకరణ తదితర కార్యక్రమాల అనంతరం శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం ఉత్సహ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు.

ప్రభుత్వ భూమిలో కబ్జా తొలగించండి

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సీపీఐ నాయకుల ఫిర్యాదు

గచ్చిబౌలి, మే 17 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి మండలం హఫీజ్‌పేట గ్రామ సర్వే నం.79 లోని ప్రభుత్వ భూమిలో కబ్జాదారులు రాత్రికి రాత్రే కంచ వేశారని, దానిని వెంటనే తొలగించాలని మండల సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతి పత్రం అందజేసినట్లు సీపీఐ నాయకులు కృష్ణ, శోభన్ తెలిపారు. ఇదే భూమిలో హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేశారని.. తాజాగా మళ్లీ అధికారులు కూల్చివేసిన భూమిలోనే తిరిగి కంచ ఏర్పాటుచేసి నట్లు వారు వినతి పత్రంలో తెలిపారు. కాగా సదరు ఆక్రమణ దారుడు గతంలో ఓ కబ్జాదారుని వద్ద కొనుగోలు చేసి నిర్మాణాలు చేస్తున్నట్లు వారు వివరించారు. కోట్ల రూపాయల విలువ జేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని వారు హైడ్రా కమిషనర్‌కు విజ్ఞప్తిచేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి అమ్మిన వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మాస్టర్ నందన దైవిక్


దైవిక్‌కు జ్ఞాపిక, ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న వెంకటాచారి, తదితరులు

తార్నాక, మే 17 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లికి చెందిన మాస్టర్ నందన దైవిక్ పచ్చిగోళ్ల 10 సంవత్సరాల వయసులో రెండు విభిన్న కథ, సాహిత్యం శైలిలో పుస్తకాలు రాసి, ప్రచురించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. శనివారం లాలాపేటలోని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. చింతపట్ల వెంకటాచారి మాస్టర్ నందన దైవిక్‌కు జ్ఞాపికతో పాటు, ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటాచారి మాట్లాడుతూ, నందన దైవిక్ పిన్న వయసులో మిస్టరీ ఆఫ్ ది మిస్సింగ్ జ్వెల్స్, ఫ్లై రైమ్ మ్యాజిక్ అనే పేరుతో రెండు పుస్తకాలను రాసి, ప్రచురించి తన సాహిత్య ప్రతిభను చాటుకున్నందుకు గాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం కల్పించినట్లు తెలిపారు.

చైన్ స్నాచర్ అరెస్ట్

హైదర్‌నగర్, మే17 (ఆంధ్రజ్యోతి): యువతి మెడలో నుంచి చైన్ లాక్కెళ్లిన వ్యక్తిని శనివారం కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గొట్టిపాటి జగతి అనే యువతి కేపీహెచ్‌బీ కాలనీలో ఓ హాస్టల్‌లో ఉంటూ బంజారాహిల్స్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. సోమవారం రాత్రి ఆఫీస్ విధులు ముగించుకుని తన స్నేహితురాలితో కలిసి వెళుతుండగా ఓ యువకుడు జగతి మెడలో నుంచి చైన్ లాక్కుని పరారయ్యాడని సీఐ వివరించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శనివారం కేపీహెచ్‌బీ జేఎన్‌టీయూ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న శ్రీనివాసులు(32)ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. అతని వద్ద నుంచి 16 గ్రాముల బంగారు గొలుసు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపించినట్లు సీఐ తెలిపారు.


జలమండలి డీజీఎంకువినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు

డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

మియాపూర్, మే17 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ హనుమాన్ దేవాలయం నుంచి టాకీటౌన్ వరకు రోడ్డుపై మురుగు పారుతోందని శనివారం మియాపూర్‌కు చెందిన పలువురు జలమండలి డీజీఎంకు వినతి పత్రం అందజేశారు. 15 రోజుల నుంచి రోడ్డుపై మురుగు పారుతున్నా పట్టించుకోవడం లేదని, సమస్యను పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు.


దేవాలయం నిర్మాణానికి చెక్కు అందజేస్తున్న కొండ విజయ్‌కుమార్

దేవాలయ నిర్మాణానికి వితరణ

చందానగర్, మే17 (ఆంధ్రజ్యోతి): జవహర్‌నగర్‌లోని రేణుకా ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి హోప్ ఫౌండేషన్ చేయూత నిస్తుందని ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్ అన్నారు. శనివారం హుడాకాలనీలో ఆలయ నిర్మాణం కోసం ఆయన రూ.36వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, దేవాలయం కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
హరిబాబు : 99854 11086

ఉస్మానియా ఆస్పత్రిలో పెయిన్ క్లినిక్ ప్రారంభం


పెయిన్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న డీఎంఈ డాక్టర్ నరేంద్రకుమార్

హైదరాబాద్ సిటీ, మే 17 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో పెయిన్ క్లినిక్‌ను డీఎంఈ డాక్టర్ నరేంద్రకుమార్ శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు నొప్పి నివారణకు అధునాతన, మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తామని తెలిపారు. ప్రవాస భారతీయ వైద్యులు, సహ దాతల సహకారంతో ఈ క్లినిక్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారావు, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాకేష్ సహే తదితరులు పాల్గొన్నారు.


రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ చేసిన పిల్లలతో నిమ్స్ వైద్య బృందం

నిమ్స్‌లో ఇద్దరు బాలురకు అరుదైన చికిత్స

హైదరాబాద్ సిటీ, మే 17 (ఆంధ్రజ్యోతి): గుండె దడతో వచ్చిన ఇద్దరు బాలురకు నిమ్స్ వైద్యులు అరుదైన చికిత్స అందించి ప్రాణాపాయం నుంచి రక్షించారు. ఇద్దరు బాలురకు సుప్రావెంట్రిక్యులర్ అరిథ్మియాలకు సంక్లిష్ట రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ (ఆర్ఎఫ్ఏ) ప్రక్రియను నిర్వహించినట్లు వివరించారు. వివరాలను నిమ్స్ సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ ఓరుగంటి సాయి సతీష్ వివరించారు. ఖమ్మంకు చెందిన 15 ఏళ్ల బాలుడు చిన్నప్పటి నుంచి తరుచూ దడతో ఇబ్బంది పడుతున్నాడు. ఆ బాలుడిని ఇటీవల నిమ్స్‌కు తీసుకొచ్చారు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు అతనికి కుడి వైపు గుండె ఉన్నట్లు, థొరాక్స్ ఉదరంలోని ప్రధాన అవయవాలు వ్యతిరేక దిశలో ఉన్నట్లు గుర్తించారు. వక్రీకరించిన గుండె శరీర నిర్మాణ శాస్త్రం, చిన్న వయసు, కాథెటర్లను ఉంచడంలో ఇబ్బంది, దడకు కారణమయ్యే అసాధారణ బహుళ విద్యుత్ సర్క్యూట్ల వివరణ సవాళ్లను 3డీ ఈ మ్యాపింగ్ సహాయంతో అధిగమించారు. వక్రీభవన దడకు కారణమయ్యే మరొక సర్క్యూట్‌తో పాటు అసాధారణ అదనపు విద్యుత్ మార్గం ఆర్ఎఫ్ శక్తితో విజయవంతంగా తొలగించినట్లు ఆయన వివరించారు.

నాలుగు నెలల్లో 25 సార్లు గుండె దడ

నగరానికి చెందిన మరో 14 ఏళ్ల బాలుడు నాలుగు నెలల్లో 25 సార్లకు పైగా గుండె దడతో అస్వస్థతకు గురయ్యాడు. పలు ఆస్పత్రులను సందర్శించిన తర్వాత అతను ఇటీవల నిమ్స్‌కు వచ్చాడు. ఆ బాలుడిని పరీక్షించిన వైద్యులు మిట్రల్ వాల్వ్ దగ్గర గుండె ఎడమ వైపు అసాధారణమైన అదనపు విద్యుత్ ఉత్పత్తి చేసే సమస్య ఉన్నట్లు గుర్తించారు. దీనిని 3డీ మ్యాపింగ్ సహాయంతో, దృష్టి రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్‌తో తొలగించినట్లు చెప్పారు. ప్రక్రియ తర్వాత ఇద్దరు బాలురు గుండె దడ నుంచి పూర్తిగా విముక్తి పొందారని, ఈ వైద్య ప్రక్రియ ఉచితంగా నిర్వహించామని డాక్టర్ సాయి సతీష్ తెలిపారు. ఈ వైద్య ప్రక్రియలో డాక్టర్ హేమంత్, డాక్టర్ సునీత, డాక్టర్ అజేయ, డాక్టర్ మౌనిక, సీనియర్ రెసిడెంట్ డాక్టర్ అనురాగ్, క్యాత్ ల్యాబ్ టెక్నీషియన్లు ప్రమీల, రామారావు, నర్సింగ్ ఆఫీసర్ ఫ్లోరెన్స్ ఉన్నారు.

కిమ్స్‌లో 35ఏళ్ల మహిళకు..


కోలుకున్న మహిళతో కిమ్స్ ఆస్పత్రి వైద్యులు

రాయదుర్గం, మే 17 (ఆంధ్రజ్యోతి): థైరాయిడ్ వాపు వల్ల గుండె, ఊపిరితిత్తులు, ప్రధాన రక్తనాళాలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్న 35ఏళ్ల మహిళకు కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలో వైద్యులు శస్త్రచికిత్స చేసి ప్రాణాపాయం నుంచి కాపాడారు. కిమ్స్ ఆస్పత్రి థొరాసిక్ సర్జన్ డాక్టర్ సి.రోహన్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. 35ఏళ్ల మహిళ ఊపిరి అందక ఇబ్బంది పడుతుండడంతో కుటుంబసభ్యులు ఇటీవల కొండాపూర్‌లోని కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారని తెలిపారు. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఆమెకు చాలా కాలంగా థైరాయిడ్ వాపు సమస్య ఉందని, అది క్రమంగా మెడ నుంచి కిందకి వెళ్లి ఎద భాగాన్ని ఆక్రమించిందని గుర్తించామని తెలిపారు. కుడివైపు ఊపిరితిత్తులు, గుండె, ప్రధాన రక్తనాళాన్ని ఆక్రమిస్తూ రెట్రోస్టెర్నల్ గాయిటర్‌గా రూపొందిందని గుర్తించామని ఆయన పేర్కొన్నారు. అత్యంత చాకచక్యంగా వ్యవహరించి నైపుణ్యంతో 15సెంటీమీటర్ల పొడవున్న కణితిని తొలగించామని వివరంచారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉన్నారని వారం రోజుల తర్వాత డిచార్జ్ చేసినట్లు ఆయన తెలిపారు.

వైద్య చికిత్సలో అల్ట్రాసౌండ్ కీలకం


వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న వైద్యులు

హైదరాబాద్ సిటీ, మే 17 (ఆంధ్ర జ్యోతి): అత్యవసర వైద్య చికిత్సలో అల్ట్రా సౌండ్ పరికరం కీలకంగా మారిందని కేర్ హాస్పిటల్స్ అసోసియేట్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కిరణ్‌కుమార్ వర్మ కె పేర్కొన్నారు. కేర్ ఆస్పత్రి బంజారాహిల్స్ ఆధ్వర్యంలో, సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా (ఎస్ఈఎంఐ) ఆధ్వర్యంలో శనివారం జాతీయ అల్ట్రాసౌండ్ లైఫ్ సపోర్ట్ (ఎన్‌యూఎల్ఎస్) వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్ట్రాసౌండ్ లైఫ్ సపోర్ట్‌పై వైద్యులకు శిక్షణ ఇస్తున్నామని, దీని వల్ల వారిలో నైపుణ్యం పెరుగుతుందని వివరించారు. సెమీ అకడమిక్ చెయిర్ డాక్టర్ శ్రీనత్ కుమార్ టీఎస్ మాట్లాడారు. ట్రామా, కార్డియాక్ అరెస్ట్, షాక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో పేషెంట్లను త్వరగా అంచనా వేసేందుకు అవసరమైన అల్ట్రాసౌండ్ సాంకేతికతలపై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో సెమీ బోర్డు అధ్యక్షురాలు డాక్టర్ సౌజన్య పట్టిబండ్ల, దేశవ్యాప్తంగా ఉన్న ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ వార్డులో రోగులకు తిరిగే స్వేచ్ఛ

- జైలు శాఖ నియంత్రణలో ఖైదీ రోగులకు భద్రత
- మానసిక చికిత్సాలయం సూపరింటెండెంట్ డాక్టర్ అనిత

హైదరాబాద్ సిటీ, మే 17(ఆంధ్రజ్యోతి): మానసిక చికిత్సాలయంలో కుటుంబ వార్డులలోని రోగులకు స్వేచ్ఛగా తిరిగే హక్కు ఉంటుందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత రాయిరాల తెలిపారు. కొన్నిసార్లు వారు ఆస్పత్రి ప్రాంగణాన్ని వదిలివెళ్తారని, ఆ సమయంలో రోగులు కుటుంబసభ్యుల కస్టడీ నుంచి తప్పించుకుంటారని పేర్కొన్నారు. 'ఆంధ్రజ్యోతి'లో శనివారం ప్రచురించిన 'మానసిక చికిత్సాలయం నుంచి నిత్యం రోగులు మాయం' కథనానికి ఆమె స్పందించారు. మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం 2017 ప్రకారం, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు కనీస నియంత్రణతో చికిత్స చేయాలని, అందుకే, కుటుంబ వార్డుల వ్యవస్థ ఉందన్నారు. ఇక్కడ కుటుంబసభ్యులు రోగిని జాగ్రత్తగా చూసుకోవడానికి వారితో పాటు ఉండటానికి అనుమతిస్తారని తెలిపారు. జైలు రోగుల కోసం ప్రత్యేకంగా ఒక భవనం ఉందని, వారి పర్యవేక్షణ, భద్రత జైలు శాఖ నియంత్రణలో ఉంటుందని వివరించారు. దూకుడుగా ఉండే రోగులను, న్యాయాధికారులు, పోలీసులు సూచించిన రోగులను మాత్రమే క్లోజ్ వార్డులో ఉంచుతామని ఆమె తెలిపారు.

ఇన్‌చార్జి పాలన ఇంకెన్నాళ్లు?

- లాంగ్ లీవ్‌లో కుత్బుల్లాపూర్ తహసీల్దార్
- పనులు కాక ఇబ్బంది పడుతున్న ప్రజలు
- ప్రభుత్వ భూముల కబ్జాల నివారణలో విఫలమవుతున్న సిబ్బంది


ఖాళీగా దర్శనమిస్తున్న కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కుర్చీ

గాజులరామారం, మే 17 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ తహసీల్దార్ లాంగ్ లీవ్‌లో వెళ్లడంతో కార్యాలయంలోని తహసీల్దార్ కుర్చీ ఐదు నెలలుగా ఖాళీగా దర్శనమిస్తోంది. కూకట్‌పల్లి తహసీల్దార్‌ను ఇన్‌చార్జి తహసీల్దార్‌గా నియమించగా, ఆయన వారానికి ఒక్కసారి చుట్టపు చూపుగా వచ్చి వెళ్తుండటంతో వివిధ పనులపై కార్యాలయానికి వచ్చే ప్రజలు, సర్టిఫికెట్ల కోసం వచ్చే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అతి ముఖ్యమైన ఫైళ్లను కార్యాలయ సిబ్బంది కూకట్‌పల్లి తహసీల్దార్ ఆఫీసుకు తీసుకెళ్లి అక్కడ ఇన్‌చార్జి తహసీల్దార్‌తో ఆమోద ముద్ర వేయించుకుంటున్నారు. కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయ పరిధిలో వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ఉన్నాయి, వాటిని కబ్జాదారులు ఆక్రమించి విక్రయాలు చేస్తుంటారు. అయితే, రెగ్యులర్ తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆ భూముల పరిరక్షణ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. ఫిర్యాదులు అందినప్పుడు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, అధికారులు వెళ్లి అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తున్నప్పటికీ కబ్జాలను పూర్తి స్థాయిలో నివారించడంలో సిబ్బంది విఫలమవుతున్నారు. తహసీల్దార్ అందుబాటులో లేకపోవడం వల్ల ఆ పని భారం అంతా డిప్యూటీ తహసీల్దార్, ఇతర సిబ్బందిపై పడుతోంది. ఇంకెన్నాళ్లు ఇన్‌చార్జి తహసీల్దార్‌తో కార్యాలయాన్ని నడిపిస్తారని, వెంటనే కుత్బుల్లాపూర్‌కు రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి

- ఏఎంహెచ్ఓ డాక్టర్ కవిత

పేట్‌బషీరాబాద్, మే 17(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లో పారిశుధ్య పనుల నిర్వహణలో లోపం లేకుండా చర్యలు తీసుకుంటామని ఏఎంహెచ్ఓ డాక్టర్ కవిత అన్నారు. శనివారం ఆమె రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులు, స్థానిక నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. డివిజన్‌లోని పలు బస్తీల్లో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా ఉందని నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏఎంహెచ్ఓ మాట్లాడుతూ, పారిశుధ్య సిబ్బంది సక్రమంగా విధులను నిర్వహించాలని అన్నారు. డివిజన్‌లో పారిశుధ్య నిర్వహణలో లోపం లేకుండా చర్యలు తీసుకుంటామని డాక్టర్ కవిత అన్నారు. సమావేశంలో నందానగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.


రోడ్డు మధ్యలో ఉన్న గుంత


గుంత పక్కనుంచి వెళ్తున్న బస్సు

ప్రధాన రోడ్డుపై ప్రమాదకరంగా గుంత

- ఉబికి వస్తున్న నీరు
- రాకపోకలకు జనం అవస్థలు

దుండిగల్, మే 17 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీలోని బహదూర్‌పల్లి ప్రధాన రహదారిపై పెద్ద గుంత ఏర్పడింది. ఆ గుంత నుంచి నీరు ఉబికి వస్తూ రోడ్డుపై వరదలా పారుతోంది. దాదాపు 15 రోజుల క్రితం ఏర్పడిన ఈ గుంత వాహనదారులకు, పాదచారులకు ప్రమాదకరంగా మారింది. ఇదే రోడ్డుపై రోజూ రాకపోకలు సాగిస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది దానిని చూసి ప్రమాకరంగా ఉంది అనుకుంటున్నారు కానీ, మరమ్మతులు చేయించేందుకు మాత్రం ముందుకు రావడం లేదు. అధికారులు మరమ్మతులు చేయించకపోవడంతో స్థానికులే ఆ గుంతలో కర్రను పాతి దానికి సిమెంట్ సంచి కట్టడంతో పాటు బారికేడ్ మాదిరిగా గుంతకు అడ్డంగా ఒక బోర్డును పెట్టారు. ప్రమాదకరంగా ఉన్న ఈ గుంత కారణంగా రోడ్డుపై రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నామని, వెంటనే మరమ్మతు చేయించాలని వాహనదారులు, స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

- దుండిగల్ మున్సిపల్ కమిషనర్

దుండిగల్, మే 17 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపల్ పరిధిలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల యజమానులంతా ఒకటే వెల్ఫేర్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసుకోవాలని దుండిగల్ కమిషనర్ అన్నారు. యజమానులు ఫ్లోర్‌కు ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి వస్తే స్వీకరించబోమని స్పష్టం చేశారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు నెంబర్లు ఇప్పిస్తామని కొందరు డబ్బులు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, ఇళ్ల యజమానులకు ఏమైనా సమస్యలుంటే మున్సిపల్ ఆఫీసుకు వచ్చి అధికారులను సంప్రదించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని కమిషనర్ స్పష్టం చేశారు. ఇంటి నెంబర్ల పేరిట ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కమిషనర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

సీఎం సహాయ నిధి ఎల్ఓసీ అందజేత



దుండిగల్, మే 17 (ఆంధ్రజ్యోతి) : పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి భరోసాగా నిలుస్తోందని మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్ అన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్‌కు చెందిన వెంకటశేషమ్మ, కృష్ణగౌడ్‌లు అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం వారు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సిఫార్సుతో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, రూ. 60 వేలు, రూ. 25 వేలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ఎల్ఓసీ పత్రాలను శనివారం నిజాంపేట్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ధన్‌రాజ్ యాదవ్ లబ్ధిదారులకు అందజేశారు.


నర్సులతో ఆసుపత్రి వైద్యులు

'నర్సుల సేవలకు విలువ కట్టలేం'

పేట్‌బషీరాబాద్, మే 17 (ఆంధ్రజ్యోతి) : పేట్‌బషీరాబాద్‌లోని రెన్నోవా ఆస్పత్రిలో శనివారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నర్సులను ఆస్పత్రి సీఓ రవీంద్రనాథ్, వైద్యులు శ్రీధర్, పెద్దిరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ, తమ ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా నర్సులు ఎంతో అంకిత భావంతో విధులు నిర్వహిస్తారని, వారి సేవలు విలువ కట్టలేనివని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కె.కృష్ణమోహన్, డాక్టర్స్ అరున్‌దేవ్, నితిన్‌రెడ్డి, మహాదేవ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు


ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా చేపట్టిన త్రివిధ దళాధిపతులకు మద్దతుగా ట్యాంక్‌బండ్‌పై శనివారం చేపట్టిన తిరంగా యాత్రకు గండిమైసమ్మ చౌరస్తా నుంచి బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్తున్న నాయకులు, కార్యకరలు.
-(దుండిగల్, ఆంధ్రజ్యోతి)


కొంపల్లి మున్సిపాలిటీ నుంచి తిరంగా యాత్రకు తరలి వెళ్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు. - (పేట్‌బషీరాబాద్, ఆంధ్రజ్యోతి)

17వ డివిజన్‌లోని సమస్యలు పరిష్కరిస్తా: ఎమ్మెల్యే



ఎమ్మెల్యే వివేకానంద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కౌసల్య కాలనీవాసులు

నిజాంపేట్, మే 17 (ఆంధ్ర జ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ 17వ డివిజన్‌లోని సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని కౌసల్య కాలనీలో పర్యటించి అనంతరం కాలనీవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు లైబ్రరీ బిల్డింగ్, చిల్డ్రన్స్ పార్కు, పార్కులో వాకింగ్ ట్రాక్, బస్తీదవాఖానా, సిద్ధి వినాయక మండపం, ఓపెన్ జిమ్, రోడ్డు ప్యాచ్ వర్క్స్, వీధి దీపాలు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కౌసల్య కాలనీతో పాటు 17వ డివిజన్‌లోని సమస్యలన్నింటినీ త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ ఆగం రాజు, బాలాజీనాయక్, యూత్ నాయకులు, మహిళలు, అభివృద్ధి కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శవంతగా తీర్చి దిద్దుతా..

గాజులరామారం, మే 17 (ఆంధ్రజ్యోతి) : మౌలిక సదుపాయాల కల్పనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతగా తీర్చి దిద్దుతానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ మిథులానగర్‌లో రూ. 20 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను అధికారులు, నాయకులతో కలిసి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, శ్రీనివాస్, కమలాకర్, చౌదరి, సురేష్, రాగూర్, మురళి పాల్గొన్నారు.

'సుచిత్ర'లోని సర్వే నం.82,83లో భూమి సర్వేకు వెళ్లిన అధికారులు

- అభ్యంతరం వ్యక్తంచేసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి
- చట్ట ప్రకారమే భూమిని కొన్నా.. ట్యాక్స్‌లు కడుతున్నానని వెల్లడి


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

పేట్‌బషీరాబాద్, మే 17 (ఆంధ్రజ్యోతి) : సుచిత్రాలోని సర్వే నెంబర్ 82,83లోని భూమికి సంబంధించి గత కొన్నేళ్లుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సీహెచ్ మల్లారెడ్డి అల్లుడు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి ఎస్. శ్రీనివాస్‌రెడ్డి తదితరుల మధ్య భూ వివాదం కొనసాగుతున్న విషయం విదితమే. ఈ క్రమంలో కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు శనివారం కోర్టు ఉత్తర్వులు వచ్చాయని చెబుతూ భూ సర్వే నిర్వహించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పేట్‌బషీరాబాద్ ఏసీపీ రాములు, సీఐ విజయ్‌వర్ధన్‌ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. రెవెన్యూ అధికారులు భూమి వద్దకు వచ్చిన విషయం తెలుసుకున్న రాజశేఖర్‌రెడ్డి అక్కడికి వచ్చి ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, " నేను చట్ట ప్రకారమే భూమిని కొనుగోలు చేసా. నా భూమి మీదకి వస్తే ఆపడానికి చూస్తున్నా. నేను ఒక బీఆర్ఎస్ ఎమ్మెల్యేను, ఇంత మంది పోలీసులతో నా భూమి మీదకి రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఏమైనా అడిగితే లా అండ్ ఆర్డర్ అని అంటున్నారు. అన్ని పత్రాలతో 1982లోనే ఈ స్థలాన్ని కొనుగోలు చేశా. అప్పటి నుంచి ప్రభుత్వానికి అని ట్యాక్స్‌లు చెల్లిస్తున్నాం' అని' అన్నారు. మా భూమిలో కొలతలు వేసి ఏమైనా ఎక్కువ ఉంటే , మీరైనా తీసుకోండి, లేదా ప్రభుత్వానికైనా ఇచ్చుకోండి అని అన్నారు. సర్వే నెంబర్ 82, 83ల్లో ఉన్న మా భూమిని కొలతలు వేయడానికి కోర్టు ఆర్డర్ తెచ్చామని చెప్పారు. అయితే, మేము 15 రోజుల ముందు నోటీసులు ఇవ్వమని కోరినా అధికారులు ఇవ్వలేదని, అయినప్పటికీ మేము అధికారులకు పూర్తిగా సహకరిస్తున్నామన్నారు. రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించే సమయంలో పేట్‌బషీరాబాద్ పోలీసులు ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేశారు. భూ వివాదంపై కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా, కోర్టు ఆర్డర్ ప్రకారమే సర్వే నిర్వహించామని తెలిపారు.

కర్ణాటక నుంచి నగరానికి గంజాయి

- ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు
- 10 కేజీల గంజాయి స్వాధీనం


స్మగ్లర్లను, స్వాధీనం చేసుకున్న గంజాయిని చూపిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, పేట్‌బషీరాబాద్, మే 17(ఆంధ్రజ్యోతి): కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు గంజాయిని తరలించి విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా ఆటకట్టించారు ఎక్సైజ్ పోలీసులు. ఇద్దరు స్మగ్లర్స్‌ను అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారు. వారి వద్ద నుంచి 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ మాధవయ్య ఆదేశాలతో సీఐ నర్సిరెడ్డి, ఎస్సై పవన్‌కుమార్‌రెడ్డి తమ సిబ్బందితో వెళ్లి వారిని పట్టుకున్నారు. విచారణలో వారిని అనంతపురం గుంతకల్ ప్రాంతానికి చెందిన చాకలి వంశీ, నేమకల్ వాల్మీకి వేణుగోపాల్‌గా గుర్తించారు. కర్ణాటకకు చెందిన రాము అనే వ్యక్తి వద్ద 10 కేజీల గంజాయిని కొనుగోలు చేసి బైక్‌పై నగరానికి తీసుకొచ్చి సుచిత్ర కొంపల్లి చౌరస్తాలో విక్రయించేందుకు వెళ్లారు. అక్కడ కస్టమర్ల కోసం వేసి ఉండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. కర్ణాటకలో కొనుగోలు చేసిన గంజాయిని కారులో తరలిస్తే అనుమానం వస్తుందని బైక్‌పై గుంతకల్ నుంచి హైదరాబాద్‌కు తెచ్చినట్టు పోలీసులు తేల్చారు. గంజాయితో పాటు, బైక్, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేశారు. వీటి మొత్తం విలువ రూ. 10లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ముఠాను పట్టుకున్న టీమ్‌లో సత్తార్, సంజయ్, వెంకటేశ్వర్‌రావు, తేజ మునాఫ్‌లు ఉన్నారు. సిబ్బందిని మేడ్చల్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఫయాజుద్దీన్ అభినందించారు. కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.







ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | పున్నారావు: 9985921366